# ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు

- ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలు బ్రిటీష్‌వారి ప్రత్యక్ష పాలనలో ఉండేవి.
- ఈ రెండు ప్రాంతాలు కూడా మద్రాస్ ప్రెసిడెన్సీలో ఉండేవి. 20వ శతాబ్ది ఆరంభం నుంచి ఈ రెండు తెలుగు మాట్లాడే ప్రాంతాలు తమిళుల నుంచి వేరవుటకు ఉద్యమించారు.
- చివరకు 1953, అక్టోబర్ 1వ తేదీన ఈ రెండు ప్రాంతాలు ఆంధ్ర రాష్ట్రంగా అవతరించాయి.
- తెలంగాణ ప్రాంతం నిజాం హైదరాబాద్ సంస్థానం ప్రత్యక్ష పాలనలో ఉండేది.
- 1948 సెప్టెంబర్ 17న పోలీస్ చర్య తర్వాత హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైంది.
- ఆంధ్రరాష్ట్రంలోను, తెలంగాణలోను తెలుగు మాట్లాడే ప్రజలు ఉన్నారు. అందువల్ల భాషా ప్రాతిపదికన ఈ రెండు ప్రాంతాలు విలీనమై విశాలాంధ్రగా ఏర్పడాలని భావించారు. నిజానికి 1945 నుంచే విశాలాంధ్ర భావన వ్యాప్తిలో ఉండేది.
- విశాలాంధ్ర అనే భావననే మొదట లేపినవారు కమ్యూనిస్టులు
- కమ్యూనిస్టు అయిన పుచ్చలపల్లి సుందరయ్య విశాలాంధ్ర ఏర్పడాలని పేర్కొంటూ 1945లోనే విశాలాంధ్ర అనే పత్రికను స్థాపించారు.
- అదే విధంగా విశాలాంధ్ర ఏర్పాటును వివరిస్తూ ''ప్రజారాజ్యంలో'' అనే గ్రంథాన్ని రచించాడు.
- 1949 నవంబర్ 26న అయ్యదేవర కాళేశ్వరరావు నాయకత్వంలో విజయవాడలో విశాలాంధ్ర మహాసభ ఏర్పడింది.
- అధికారిక విశాలాంధ్ర మొదటి సమావేశం 1950 ఫిబ్రవరిలో వరంగల్‌లో జరిగింది. దానికి అధ్యక్షుడు హైగ్రివాచారి.
- ఈ సమావేశానికి ఆంధ్ర నుంచి టంగుటూరి ప్రకాశం పంతులు, తెలంగాణ నుంచి కోదాటి రాజలింగం, టి.ఎస్.మూర్తిలు హాజరయ్యారు.
- హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్ర ఏర్పడాలని తీర్మానించారు. కాని మర్రి చెన్నారెడ్డి, కె.వి. రంగారెడ్డిలు విశాలాంధ్ర ఏర్పాటును వ్యతిరేకించారు.
- విశాలాంధ్ర రెండవ మహాసభ 1954లో హైదరాబాద్‌లో శ్రీశ్రీ అధ్యక్షతన జరిగింది.
- తెలంగాణవాదం ఈ మహాసభలో లేవదీశారు.
- కానీ అప్పటి కాంగ్రెస్ నాయకుడైన స్వామి రామానందతీర్థ తెలంగాణ వాదాన్ని ఖండించారు.
- విశాలాంధ్ర ఏర్పాటును హైదరాబాద్‌లోని అనేక మంది ముస్లిం నాయకులు సమర్థించారు.
- మీర్ మహ్మద్ ఆలీఖాన్ (హైదరాబాద్ కార్పొరేషన్ ఉపకమిషనర్) మొదలుగున్నవారు విశాలాంధ్రవాదనను సమర్థించారు.
- దేవులపల్లి రామానుజరావు (ఆంధ్ర సారస్వత పరిషత్ వ్యవస్థాపకుడు) విశాలాంధ్ర ఆవశ్యకతపై కరపత్రాలు ప్రచురించాడు.
- విశాలాంధ్రవాదాన్ని సమర్థించిన వార్తాపత్రికలు –
  విశాలాంధ్ర,
  తెలుగుదేశం,
  ఆంధ్రజనత,
  కాకతీయ
- 1953లో ఆంధ్రరాష్ట్రం రూపొందిన తర్వాత వివిధ భాషలవారు ప్రాదేశికంగా సన్నిహితులైన, వివిధ రాష్ట్రాలలో చెదిరి ఉన్న తమ ప్రాంతాలను కలిపి, భాషా ప్రాతిపదికపై రాష్ట్ర పునర్వ్యవస్థీకరణను, చేయవలెనని ఆందోళన ప్రారంభించారు.
- దీనితో కేంద్ర ప్రభుత్వం 1953 డిసెంబర్ 22వ తేదీన రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ కమీషన్‌ను సయ్యద్ ఫజల్ ఆలీ అధ్యక్షతన ఏర్పాటు చేసింది.
- ఈ కమీషన్‌లో ఇతర సభ్యులు నాథ కుంజ్రూ, కె.యమ్.పాణిక్కర్.

**మొదటి రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ కమిషన్ :**

- అధ్యక్షుడు – సయ్యద్ ఫజల్ ఆలీ
- ఇతర సభ్యులు – నాథ కుంజ్రూ, కె.యమ్. పాణిక్కర్
- 1953 డిసెంబర్ 22న ఏర్పాటు చేయబడింది.
- 1954 జూలైలో కమీషన్ హైదరాబాద్‌కు వచ్చింది.
- హైదరాబాద్‌లో విశాలాంధ్రకు అనుకూలంగా కొందరు, వ్యతిరేకంగా కొందరు తమ వాదనలను వినిపించారు.
- మర్రి చెన్నారెడ్డి, కె.వి. రంగారెడ్డిలు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేయాలని పట్టుబట్టారు.
- విశాలాంధ్రకు అనుకూలంగా, వ్యతిరేకంగా వచ్చిన వాదనలను విన్న తర్వాత ఫజల్ ఆలీ 1955 సెప్టెంబర్ 30న తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించాడు.
- విశాలాంధ్ర వలన ప్రయోజనాలు ఉన్నాయంటూనే, తెలంగాణ వారి భయానుమానాలు తొలగడానికి దానిని ఒక ప్రత్యేక రాష్ట్రంగా కొంతకాలం ఉంచాలని, 1961లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆ రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన వారిలో 2/3వ వంతు సభ్యులు అంగీకరించినప్పుడు, ఆ రాష్ట్రాన్ని ఆంధ్రరాష్ట్రంతో కలిపి విశాలాంధ్రను ఏర్పరచవచ్చునని తన నివేదికలో పేర్కొన్నాడు.
- ఈ నివేదిక చాలా మందిని కలవర పరిచింది.
- అప్పటి హైదరాబాద్ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావు ఈ విషయాన్ని హైదరాబాద్ శాసనసభలో చర్చకుపెట్టాడు. వీరిలో 103 మంది సభ్యులు విశాలాంధ్రకు అనుకూలంగా ఓటు వేయగా, 29 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు.
- బూర్గుల రామకృష్ణరావు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు తెలంగాణ వాదుల భయానుమానాలకు దూరం చేయుటకు ఒక ఒప్పందం కుదుర్చుటకు ప్రయత్నించాడు. దీనినే పెద్ద మనుషుల

SAKSHI

ఒప్పందం అంటారు.

### పెద్ద మనుషుల ఒప్పందం (జెంటిల్‌మెన్ అగ్రిమెంట్):

- 1956 ఫిబ్రవరి 20న ఢిల్లీలోని హైదరాబాద్ భవన్‌లో జరిగింది.
- ఆంధ్రనాయకులు
  బెజవాడ గోపాలరెడ్డి (ఆంధ్ర ముఖ్యమంత్రి),
  నీలం సంజీవరెడ్డి,
  అల్లూరి సత్యనారాయణ రాజు,
  సర్దార్ గౌతులచ్చన్న.
- తెలంగాణ నాయకులు –
  బూర్గుల రామకృష్ణరావు (హైదరాబాద్ ముఖ్యమంత్రి)
  కె.వి.రంగారెడ్డి,
  మర్రి చెన్నారెడ్డి,
  జె.వి. రంగారావు.

### ఇక ఒడంబడికలోని అంశాలు

1. మొతం రాష్ట్రంలో పరిపాలనా వ్యయాన్ని ఆయా ప్రాంతాలు తమ జనసంఖ్యా నిష్పత్తిలో అనుసరించి భరించవలెను. తెలంగాణకు సంబంధించినంతవరకు ఖర్చుపోగా మిగిలిన ఆదాయమంతా తెలంగాణ అభివృద్ధికే వినియోగించాలి. ఈ ఏర్పాటు మొదటి 5 సంవత్సరాల వరకు ఉంటుంది. ఒక వేళ ఆ ప్రాంత శాసనసభ సభ్యులు కోరితే మరొక 5 సం॥లు దీనిని కొనసాగించవచ్చు.
2. తెలంగాణ ప్రజలు కోరితేనే మద్యపాన నిషేదం విదించాలి.
3. ముఖ్యమంత్రి లేదా ఉపముఖ్యమంత్రి ఎవరో ఒకరు తెలంగాణ నుంచి ఉండాలి.
4. తెలంగాణలోని సాంకేతిక విద్యా సంస్థలల్లో ప్రవేశం తెలంగాణ విద్యార్థులకు మాత్రమే కల్పించాలి లేదా మొత్తం రాష్ట్రంలో అటువంటి విద్యాసంస్థలలో ప్రతి దానిలోను మూడవ వంతు తెలంగాణ విద్యార్థుకు కేటాయించాలి. ఈ రెండు పద్ధతులలో ఏది తెలంగాణాకు ఎక్కువ లాభదాయకమో దానినే చేపట్టాలి.
5. సమైక్య రాష్ట్రం ఏర్పడే సందర్భంలో కొన్ని ఉద్యోగాలను తగ్గించి వేయడం తప్పనిసరైతే ఆ తగ్గుదల రెండు ప్రాంతాల ఉద్యోగాలకు ఉచిత నిష్పత్తిలో వర్తించాలి.
6. ఉర్దూ అధికార భాషగా మొదటి 5 సంవత్సరాలు కొనసాగాలి.
7. తెలుగు నేర్చుకోమని ఎవరిని బలవంతం చేయకూడదు.
8. తెలంగాణ పౌరుడిగా ఉద్యోగం పొందాలంటే కనీసం 12 సం॥లు నివాస అర్హత కలిగి ఉండాలి. (ముల్కీ నిబంధన)
9. తెలంగాణ ప్రాంత వ్యవసాయక భూముల అమ్మకంపై నియమ నాధికారం ప్రాంతీయ సభకు ఉండును.
10. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికై ఒక ప్రాంతీయ సభ (రీజినల్ కౌన్సిల్) 20 మందితో ఏర్పాటు చేయాలి.
11. రాష్ట్ర ప్రభుత్వ మంత్రి మండలిలో ఆంధ్ర – తెలంగాణ ప్రాంతాలకు ప్రాతినిధ్యం 60 : 40 నిష్పత్తిలో ఉండాలి.

- ఈ పై అంశాలను రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలో చేర్చి, భారత ప్రభుత్వం దానికి సాధికారత కల్పించింది.

### థార్‌కమిషన్:

- భాషా ప్రయుక్త రాష్ట్రాల ప్రతిపాదనను పరిశీలించుటకు 1948లో అలహాబాద్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఎస్.కె. థార్ నేతృత్వంలో ఒక కమిషన్ ఏర్పాటు చేయబడింది. దీనిలో సభ్యులు – పన్నాలాల్, లాల్ జగత్ నారాయన్, బి.సి. బాన్టర్
- కేవలం పాలన సౌలభ్యం ఆధారంగా రాష్ట్రాలను విభజించాలని ఈ కమిషన్ తన నివేదిక పేర్కొంది.

### పొట్టిశ్రీరాములు అమరజీవులు అవుట:

- పొట్టి శ్రీరాములు 1901లో జన్మించారు.
- ఆంధ్రరాష్ట్ర స్థాపన కోసం 1952 అక్టోబర్ 19వ తేదీన మద్రాస్ లోని బులుసు సాంబమూర్తి నివాసంలో పొట్టిశ్రీరాములు నిరాహారదీక్ష ప్రారంభించాడు.
- 58 రోజుల పాటు నిరాహారదీక్ష చేసి 1952 డిసెంబర్ 15వ తేదీన శ్రీరాములు స్వర్గస్థులయ్యారు. ఈవిధంగా అమరజీవి అయ్యారు.
- ఇతని మరణంతో ఆంధ్రదేశమంత హింసాకాండ చెలరేగింది. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసమయ్యాయి.
- కాల్పుల్లో అనేక మంది మరణించారు.
- దీంతో జె.ఎల్.నెహ్రూ వివాదాస్పదం కాని తెలుగు ప్రాంతాలలో ఆంధ్రరాష్ట్రం ఏర్పడుతుందని డిసెంబర్ 19న పార్లమెంట్‌లో ప్రకటించారు.

### వాంఛూ కమిటీ:

- ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుతో ఉత్పన్నమయ్యే ఆర్థికపాలన ఇతర సమస్యలను పరిశీలించుటకు రాజస్తాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కైలాసనాద్ వాంఛూ కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.
- 1953 మార్చి 25న వాంఛూ కమిటీ తన నివేదికను సమర్పించింది.
- దీన్ని ఆమోదిస్తూ శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గోదావరి, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలుతో పాటు బళ్ళారి జిల్లాలలో ఆదోని, ఆలూరు, రాయదుర్గం, తాలుకాలతో కొత్త రాష్ట్రం ఏర్పడుతుందని కేంద్రం ప్రకటించింది.
- రాష్ట్ర రాజధానికి సంబంధించి వివాదాలు ప్రారంభమయ్యాయి.
- విజయవాడ రాజధాని అవ్వాలని కమ్యూనిస్టులు డిమాండ్ చేశారు.
- కాని టంగుటూరి ప్రకాశం పంతులు కమ్యూనిస్టులు బలపడతారని రాజధానిని విజయవాడ కంటే కర్నూలు నయమని పేర్కొన్నారు.
- 1953 అక్టోబర్ 1వ తేదీన ప్రత్యేకాంధ్రరాష్ట్రం కర్నూలు రాజధానిగా ఏర్పడింది.

SAKSHI

- 1954 జూలై 4న ఆంధ్ర హైకోర్టు గుంటూరులో ఏర్పడింది. దీని మొట్టమొదటి ప్రధాన న్యాయమూర్తి
- **కోకా సుబ్బారావు**
- ఆంధ్రరాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి
- **టంగుటూరి ప్రకాశం**
- ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి ఉప ముఖ్యమంత్రి
- **నీలం సంజీవరెడ్డి**
- ఆంధ్ర రాష్ట్ర మొట్టమొదటి గవర్నర్
- **సి.ఎమ్.త్రివేది**

**ఆంధ్రప్రదేశ్‌లో అవతరణ:**

- 1956 నవంబర్ 1
- పై ఒప్పందం ఆధారంగా భాషా ప్రాతిపదికన మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భవించింది.
- సి.ఎమ్.త్రివేది గవర్నరయ్యారు.
- నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు.
- కె.వి. రంగారెడ్డి ఉపముఖ్యమంత్రి అయ్యారు.
- అయ్యదేవర శాసనసభకు స్పీకర్ అయ్యారు.
- మాడపాటి హనుమంతరావు శాసన మండలికి ఛైర్మన్ అయ్యారు.
- ఈ సందర్భంగా దశరథి రంగాచార్య ఈ కింది గేయాన్ని రచించారు ''ఎన్నినాళ్ళ స్వప్నమిది''.

SAKSHI